# ఏటీఎం కేంద్రాల్లో నిఘా వ్యవస్థ

బెంగళూరు, జనవరి 21 (న్యూస్‌టుడే): ఏటీఎం కేంద్రాల్లో అత్యాధునిక నిఘా వ్యవస్థను ముంబయికి చెందిన సెక్యురెన్స్ సంస్థ అభివృద్ధి చేసింది. మంగళవారం ఇక్కడ ఈ వ్యవస్థ పనితీరును ప్రదర్శించారు. ఏటీఎం కేంద్రాల్లోని ప్రతీ కదలికనూ కంట్రోల్ రూంకు చేరేలా అనుసంధానం చేస్తారు. సాధారణంగా ఈ కేంద్రాలకు కాపలా కోసం రూ.35 వేల వరకు వ్యయం చేయాల్సి ఉంటుంది. అయితే ఒక్కో కేంద్రానికి నెలకు కేవలం రూ.12 వేల చెల్లిస్తే నిరంతర నిఘా అందజేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునిల్.ఆర్.ఉడుప తెలిపారు. అనుకోని సంఘటన ఎదురైతే అలారం మోగేలా ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూంలోని సిబ్బంది వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారాన్ని చేరవేస్తారు. బెంగళూరులో ఇప్పటికే 400 కేంద్రాలకు అధునాతన నిఘా వ్యవస్థను అమర్చినట్లు చెప్పారు.